సర్వేయర్లకు 18 నుంచి శిక్షణ

సంగారెడ్డి రూరల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): లైసెన్స్‌డ్ సర్వేయర్లకు 18వ తేదీ నుంచి రెండో విడత శిక్షణ ప్రారంభించనున్నట్లు సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల శాఖ ఏడీ ఈనేష్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎంపికైన ఏ-132 మంది యాభై రోజుల శిక్షణ తరగతులకు హాజరవ్వాలని కోరారు. ఇప్పటికే మొదటి విడతలో శిక్షణ పూర్తి చేసుకున్న 129 మందిని జిల్లాలోని 28 మండలాలకు కేటాయించామని తెలిపారు.



సైబర్ వారియర్స్‌కు టీషర్ట్‌లను అందజేస్తున్న సంగారెడ్డి ఎస్పీ పంకజ్

సైబర్ మోసాలపై పోరు

- జిల్లా ఎస్పీలకు అదనపు అధికారాలు
- సైబర్ కేసుల పరిష్కారం వేగవంతం
- అన్ని గ్రామాల్లో ఒకేరోజు అవగాహనా సదస్సులు
- బాధితులకు సత్వరమే రీఫండ్

సంగారెడ్డి క్రైం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): సైబర్ మోసాలపై యుద్ధం మొదలైంది. సైబర్ నేరగాళ్ల భరతం పట్టడంతో పాటు, ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. అనేక మంది నిరుద్యోగులు, ఉద్యోగులతో పాటు ఉన్నత చదువులు చదివిన వారు కూడా సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారు. దీంతో లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. సైబర్ నేరగాళ్ల ఆట కట్టించేందుకు కేంద్రం జిల్లా ఎస్పీలకు అదనపు అధికారాలను కట్టబెట్టింది. సైబర్ కేటుగాళ్లు ఉపయోగించే సిమ్ కార్డులను తక్షణమే బ్లాక్ చేసే అధికారాలను ఎస్పీలకు అప్పగించనున్నది. అంతేగాక కేటుగాళ్ల లోకేషన్, బ్యాంకింగ్ ఖాతాలు, టెలికాం వివరాలను సత్వరమే గుర్తించనున్నారు. ఈ వివరాలను సంబంధిత పోలీస్‌స్టేషన్‌లకు వెంటనే పంపుతారు. సైబర్ కేటుగాళ్ల లోకేషన్, బ్యాంకు ఖాతా వివరాలు వెంటనే గుర్తించడం వల్ల సైబర్ బాధితులు డబ్బు పోగొట్టుకున్న కొన్ని నిమిషాల్లోనే ఆ డబ్బును హోల్డ్ చేసే అవకాశం వుంటుంది.

అన్ని గ్రామాల్లో ఒకేసారి

ఓవైపు సైబర్ కేటుగాళ్ల భరతం పడుతూనే మరోవైపు జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఒక రోజంతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర హోం శాఖ నిర్ణయించింది. సైబర్ నేరాలపై అవగాహన ఉన్న పోలీసుల్లో ఒక ఎస్పీ స్థాయి అధికారితో పాటు హోంగార్డు వరకు ఒక్కో జిల్లా నుంచి పది మందిని ఎంపిక చేయనున్నారు. వీరంతా జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఒక రోజంతా అవగాహన సదస్సులు నిర్వహిస్తారు. ఈ అవగాహన సదస్సుల్లో ఉపాధ్యాయులు, డాక్టర్లు, న్యాయవాదులు, ఇంజనీర్లు, ప్రొఫెసర్లు, ఇతర ఉద్యోగులను భాగస్వాములను చేస్తూ ప్రజలందరికీ అవగాహన కల్పిస్తారు. కేంద్రం తీసుకొనే నిర్ణయంతో సైబర్ నేరాలు తగ్గే అవకాశం ఉంది. సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ జిల్లా పోలీసు కార్యాలయంలో సైబర్ వారియర్స్‌తో

మిగతా 8వ పేజీలో

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు రూ. 49.5 లక్షలకు టోకరా

పటాన్‌చెరు, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): స్టాక్‌మార్కెట్ పేరుతో ఆన్‌లైన్‌లో లాభాలు చూపించి ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను రూ.49.5 లక్షలకు మోసం చేసిన ఘటన సంగారెడ్డి జిల్లా బీడీఎల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ జయకృష్ణ కథనం ప్రకారం.. కర్దనూరు గ్రామానికి చెందిన స్టాఫ్‌వేర్ ఇంజనీర్ ఇన్‌స్ట్రాగ్రామ్ చూస్తుండగా యాడ్ వచ్చింది. స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే లాభాలు ఆర్జించవచ్చని చెప్పడంతో గత నెల రెండో తేదీన ఆగంతకులు పంపిన లింకు తెరిచారు. దానిలో ఆన్‌లైన్ ఖాతా తెరిచి రూ.15వేలు జమచేశారు. ఆ తరువాత రూ.25వేలు వేశారు. ఇందుకు రూ. లక్ష లాభం చూపించారు. అనంతరం మూడు విడతల్లో రూ.8లక్షలు ఆన్‌లైన్ ఖాతాలో జమ చేశారు. చివరకు రూ.49.5 లక్షలు జమ చేసిన తర్వాత లాభాలు తీసుకుందామంటే వీలు పడలేదు. నిర్వాహకులు అందుబాటులోకి రాకపోవడంతో మోసపోయినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఆర్టీసీకి 'పండుగ'

- ఒక్కరోజే రూ.2.73 కోట్ల ఆదాయం
- మెదక్ రీజియన్ రికార్డు



సంగారెడ్డిలో ప్రయాణికుల రద్దీ

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీకి రాఖీ పౌర్ణమి కలిసొచ్చింది. వరుస సెలవులతో పాటు రాఖీ పండుగ రావడంతో మెదక్ రీజియన్‌కు రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. వరలక్ష్మీవ్రతం, రాఖీ పౌర్ణమి, ఆదివారం వరుసగా రావడంతో ఈ నెల 8, 9, 10 తేదీల్లో ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ రీజియన్ వ్యాప్తంగా సుమారు 200 పైగా ప్రత్యేక బస్సులు నడిపింది. ప్రయాణికులు కూడా పెద్ద సంఖ్యలో ఈ సారి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. సురక్షిత బస్సు ప్రయాణం కావడంతో ప్రయాణికులు ఇటు వైపే మొగ్గుచూపారు. దీంతో మెదక్ రీజియన్ పరిధిలోని ఎనిమిది డిపోల ద్వారా ఈ నెల 9న ఒక్క రోజే సుమారు రూ.2.73 కోట్ల ఆదాయం సమకూరిందని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయభాస్కర్ తెలిపారు. అంతేకాకుండా 3.87 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసినట్టు పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది సమష్టి కృషి వల్లే ఆర్టీసీ ఈమేరకు ఆదాయం ఆర్జించిందని ఆయన అభినందించారు.

డిపోల వారీగా ఆదాయం

డిపో	ఆదాయం (లక్షల్లో)
మెదక్	41.85
నారాయణఖేడ్	25.06
నర్సాపూర్	11.85
సంగారెడ్డి	41.79
జహీరాబాద్	35.73
సిద్దిపేట	48.12
గజ్వేల్ ప్రజ్ఞాపూర్	42.75
దుబ్బాక	26.74
మొత్తం	2.73 కోట్లు



పేరు ఘనం.. ఎత్తు కనం..!

ముందుకు కదలని వనదుర్గామాత ప్రాజెక్టు ఎత్తు పెంపు పనులు

- 2014లో కేసీఆర్ ఏరియల్ సర్వే..
- రూ.43.64 కోట్లు మంజూరు
- నేటికీ ముందుకు కదలని వైనం
- భూ సేకరణలో చిక్కులతో
- రైతులకు పరిహారంపై పేచీలు

ఘనపురం ప్రాజెక్టు ఎత్తు పెరిగితే తమ భూముల్లో బంగారు పంటలు పండుతాయన్న రైతుల ఆశలు నెరవేరడం లేదు. నిధులు మంజూరైనా.. పనులు ప్రారంభమైనా అధికారుల్లో చిత్తశుద్ధి లోపించడంతో రూ. 43.64 కోట్లతో చేపట్టిన పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా నిలిచిపోయాయి. రైతులు పరిహారం కోసం పేచీ పెడుతున్నారని అధికారులు ఆ పనుల వైపే చూడటం లేదు.

మెదక్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): మెదక్ జిల్లాలో ఏకైక మధ్య తరహా ప్రాజెక్ట్ ఘనపురం ఆనకట్ట... 1905లో నాటి నిజాం సర్కార్ ఈ ప్రాంత రైతుల సాగునీటి కష్టాలు గట్టెక్కించడానికి ఈ ప్రాజెక్టును కట్టింది. 0.135 టీఎంసీల నీటి సామర్థ్యం ఉన్న ఘనపురం ప్రాజెక్ట్ ద్వారా 26 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కుడి, ఎడమ కాల్వలైన ఎంఎన్(మహబూబ్ నహర్), ఎఫ్ఎమ్ (ఫతే నహర్)ల ద్వారా పంట పొలాలకు సాగునీరందుతుంది. కొల్చారం, మెదక్, హవేళీ ఘనపురం మండలాల పరిధిలో ఎంఎన్ కెనాల్ ప్రవహిస్తుండగా, పాపన్నపేట, టేక్మాల్ మండలాలలో ఎఫ్ఎం కెనాల్ జలాలు పంట పొలాలకు నీరు పారుతుంది. ప్రాజెక్ట్ నిర్వహణ సరైన రీతిలో జరగకపోవడం, అడుగున సిల్ట్ పేరుకుపోవడం, కాల్వల మరమ్మత్తులు చేపట్టకపోవడం తదితర పరిణామాలతో క్రమంగా కాల్వ చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని, అప్పట్లో తరచూ రైతులు ఆందోళనకు దిగేవారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక అప్పటి సీఎం కేసీఆర్ 2014 డిసెంబరులో ఘనపురం ఆనకట్టను ఏరియల్ సర్వే నిర్వహించారు. ప్రాజెక్ట్ ఎత్తు 462.75 మీటర్లు ఉండగా, 1.725 మీటర్లు ఎత్తు పెంచడానికి రూ. 43.64 కోట్లు మంజూరు చేస్తూ అప్పటి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులనూ కేటాయించారు. దీంతో ఆనకట్ట ఎత్తు 462.75 మీటర్లకు, నీటి సామర్థ్యం 0.3 టీఎంసీలకు చేరుతుందని భావించారు. టెండర్ దక్కించుకున్న రాఘవ కన్‌స్ట్రక్షన్ ఏజెన్సీ 2016లో పనులు ప్రారంభించింది. ఆఫ్రాన్, ఎండ్ సీల్ తదితర ప్రొటెక్షన్ పనులు నిర్వహించారు.

పరిహారం.. పరేషాన్

ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంచడంతో మెదక్ నియోజకవర్గం పాపన్నపేట మండల పరిధిలోని ఎన్కేపల్లి, చిత్రియాల్, నాగ్సాన్‌పల్లి గ్రామాలలో 121.64 ఎకరాలు, నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని కొల్చారం మండలం సంగాయిపేట, రంగంపేట, చిన్నఘనపూర్ గ్రామాల్లో 62 ఎకరాలు ముంపునకు గురవుతాయని నీటిపారుదల శాఖ ఇంజనీర్లు ప్రభుత్వానికి నివేదించారు. 180 మంది రైతుల నుంచి భూసేకరణ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అయితే, తమకు నష్టపరిహారం ఇచ్చేంత వరకూ ప్రాజక్ట్ ఎత్తు పెంపు పనులు ముందుకు సాగనీయమని రైతులు అప్పట్లోనే పనులను అడ్డుకున్నారు. ప్రభుత్వం ఎకరాకు రూ. 7.5 లక్షలు పరిహారం ఇవ్వడానికి అంగీకరించింది. ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపిన వివరాలను బట్టి ఇప్పటివరకు పాపన్నపేట మండల పరిధిలోని 42 ఎకరాలకు మాత్రమే పరిహారం చెల్లించారు. నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామాల రైతులు మార్కెట్ రేటుకు సమానంగా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఎకరాకు రూ.50 లక్షలు పై చిలుకు ధర పలుకుతుండడం గమనార్హం. ఫలితంగా ప్రాజక్ట్ ఎత్తు పెంపు పనులు నిలిచిపోయాయి.

రైతుల అడ్డుకోవడం లేదు..



ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంచడం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను ఎవరూ అడ్డుకోవడం లేదు. ప్రభుత్వం మార్కెట్ ధరలను దృష్టిలో ఉంచుకుని భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. ఇరిగేషన్ అధికారులు చేపట్టిన సర్వేలో కొల్చారం మండలంలో మూడు గ్రామాలలో కేవలం 62 ఎకరాలు మాత్రమే ముంపుకు గురవుతున్నట్లు పేర్కొనడం అవాస్తవం. మళ్లీ రీ సర్వే జరిపి ముంపు భూములను గుర్తించాలి.

-సునీతారెడ్డి, ఎమ్మెల్యే, నర్సాపూర్

సీఐ కార్యాలయంలో పేలిన తూటా!

- తృటిలో తప్పిన ప్రమాదం
- గోప్యంగా ఉంచుతున్న పోలీసులు

జోగిపేట రూరల్, ఆగస్ట్ 12 (ఆంధ్రజ్యోతి): సీఐ తన కార్యాలయంలో సర్వీస్ రివాల్వర్ శుభ్రం చేస్తుంగా మిస్ ఫైర్ అయింది. అక్కడే ఉన్న ఓ హెడ్ కానిస్టేబుల్ పక్క నుంచి బుల్లెట్ దూసుకెళ్లి గోడకు తగిలింది. సంగారెడ్డి జిల్లా జోగిపేట సర్కిల్ కార్యాలయంలో మంగళవారం రాత్రి జరిగిన ఈ ఘటన వివరాలు.. జోగిపేట సర్కిల్ కార్యాలయంలో సీఐ అనిల్‌కుమార్ తన సర్వీస్ రివ్వాలర్ శుభ్రం చేస్తున్నారు. ఈ క్రమంలో వేలు ట్రిగర్‌కు తగిలి ఒక్కసారిగా పెద్ద శబ్ధం చేస్తూ తూటా బయటకు వెళ్లింది. అక్కడే ఉన్న హెడ్‌కానిస్టేబుల్ వేణుగోపాల్ పక్క నుంచి తూటా దూసుకెళ్లి కార్యాలయ గోడకు తగిలింది. దీంతో గోడకు పెద్ద రంధ్రం పడింది. పెద్ద శబ్ధం విన్న పోలీసులు, ప్రజలు పరుగులు పెట్టారు. ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాలేదు. అయితే, ఈ విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్లు రానివారికి 'డబుల్‌బెడ్రూం'

- మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్

నిజాంపేట, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): అన్ని అర్హతలున్నా ఇందిరమ్మ ఇళ్లు దక్కనివారికి జిల్లాలో పంపిణీ చేయకుండా మిగిలిపోయిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. నిజాంపేట మండలం కల్వకుంట గ్రామాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. విడతలవారీగా డబ్బులు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. అనంతరం గ్రామంలోని పాఠశాల, అంగన్‌వాడీ, హెల్త్‌సబ్‌సెంటర్‌ను తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో, వెటర్నరీ హాస్పిటల్‌ను సందర్శించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతలు పాటించాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, కార్యదర్శులు కవిత, నరసింహారెడ్డి పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్

కార్యాలయాల్లో సౌర విద్యుత్

మెదక్ అర్బన్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో సౌర విద్యుత్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతూ.. సౌరవిద్యుత్ ప్లాంట్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలను మూడు రోజుల్లో అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా స్థాయి భద్రతా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ కార్మికుల భద్రతపై దృష్టి సారించాలని యాజమాన్యాలను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, ఆర్డీవోలు, అధికారులు పాల్గొన్నారు.

రోగులకు మందులు కాగితంపై రాసిస్తారా?

- సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య
- ఏడుగురికి షోకాజ్

సదాశివపేట, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): దవాఖానాల్లో వైద్యులు తెల్లకాగితాలపై మందులు రాసివ్వడం ఏమిటని సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సదాశివపేట పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలు, మందులు, వసతులను పరిశీలించారు. రిజిస్టర్లను తనిఖీ చేసి విధులకు హాజరు కాని వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో మండిపడ్డారు. నర్సులు అందుబాటులో ఉండడం లేదని కొందరు రోగులు కలెక్టర్ దృష్టికితెచ్చారు. పరిశుభ్రత, వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని పేర్కొన్నారు.



సదాశివపేటలో ఆస్పత్రిని తనిఖీ చేస్తున్న సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య

- విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏడుగురు సదాశివపేట ఆస్పత్రి సిబ్బంది, వైద్యులకు కలెక్టర్ ఆదేశాల మేరకు షోకజ్ నోటీసులు ఇస్తూ జిల్లా ఉన్నతాధికారులు మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

సంగారెడ్డి రూరల్: ప్రమాదాలు జరిగినప్పుడు సత్వరమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. హైరిస్క్ కర్మాగారాల్లో ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పరిశ్రమల యాజమాన్యాలు, కార్మికులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ పరిశ్రమల్లో సీసీటీవీలు ఏర్పాటు చేయాలని యాజమాన్యాలను ఆదేశించారు.



జహీరా'బాధ'..

- కుండపోత వర్షాలతో అతలాకుతలం
- సాధారణం కంటే రెట్టింపు వర్షపాతం
- పొంగిపొర్లుతున్న నాలాలు, వాగులు

జహీరాబాద్/కోహీర్/ఝరాసంగం, (ఆంధ్రజ్యోతి): జహీరాబాద్ డివిజన్‌లో కురుస్తున్న ఐదు రోజులుగా భారీ వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డివిజన్‌లో జూన్ నెలలో సాధారణ వర్షపాతం 131 మిల్లీమీటర్లు కాగా, ఈసారి 52 మి.మీ.లు మాత్రమే కురిసింది. జూలై నెలలో 183 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా.. 229 మి.మీ.ల వర్షం కురిసింది. ఆగస్టు నెలలో 71 మి.మీ.ల వర్షం కురియాల్సి ఉండగా ఇప్పటి వరకు అందుకు రెట్టింపు అంటే 134 మి.మీ.ల వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, నాలాలు పొంగిపొర్లుతున్నాయి. జహీరాబాద్ పట్టణంలో నాలాలు కుంచించుకుపోవడంతో వరద నీరు, మురుగు నీరు రోడ్లు, కాలనీల్లోకి చేరుతున్నాయి. వసంత విహార్, వెంకటరమణ కాలనీ, ఇంద్రప్రస్థాన్ తదితర లోతట్టు ప్రాంతాలు, కాలనీలు

మిగతా 8వ పేజీలో



వాగును తలపిస్తున్న భరత్‌నగర్ రోడ్డు



వాగులో కొట్టుకుపోయిన వ్యక్తి మృతి

రాయికోడ్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): రాయికోడ్ మండలంలోని యూసుఫ్‌పూర్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా పిట్టవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగు దాటే ప్రయత్నంలో అదే గ్రామానికి చెందిన మేతరి శ్రీనివాస్ (33) వరద ప్రవాహానికి కొట్టుకుపోయారు. గ్రామస్థులు, పోలీసులు గాలించగా మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామ శివారులో వాగులో పొదల మధ్య ఆయన మృతదేహాన్ని గుర్తించారు. జహీరాబాద్ ఆర్డీవో రామిరెడ్డి, తహసీల్దార్ ఆశాజ్యోతి, ఎస్ఐ చైతన్యకిరణ్ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.20,11.15,2.30,6.15,9.30

దేవి 70 ఎంఎం - ఆర్.టి.సి క్రాస్‌రోడ్స్ 7.20,11.15,2.30,6.00,9.30
సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.15,9.30	మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 7.15,7.25,11.15,2.30,6.15,9.30	కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70ఎంఎం ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.30,9.30
విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 8.00,8.15,8.15,8.30,11.25,11.40,11.55,12.10,2.45,3.05,3.10,3.20,6.55,7.05,9.45,10.00,10.10,10.15,10.25
పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 8.00,8.30,12.00,3.15,3.40,7.20,10.30,11.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 8.00,8.30,11.40,12.10,3.20,3.50,7.00,7.30,10.40
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.30,12.00,3.30,7.00,10.30
సినిమాస్ - బాలానగర్ 8.30,12.00,3.30,7.00,10.30
సినిమాస్ - చందానగర్ 8.30,12.00,3.30,7.00,10.30

8.00,11.30,3.10,6.50,10.30
ఎం.పి మాల్ - కాచిగూడ 8.50,2.30,6.50,10.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.20,11.40,12.00,3.20,3.40,7.00,7.20,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 8.10,9.30,11.50,3.30,6.40,7.00,7.10,10.20,10.40,10.50
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 9.15,9.30,1.00,4.10,7.20,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 9.30,1.00,4.10,7.20,10.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 9.30,1.00,4.10,7.20,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 9.30,1.00,4.10,4.30,7.30,10.30
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 7.15,7.25,11.15,2.30,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్ 9.30,1.00,4.10,4.30,7.20,10.30
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
యుకె సినీప్లెక్స్ - నాచారం

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 7.30,11.00,2.15,6.00,9.15
వెంకటరమణ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ 7.45,11.00,2.00,6.00,9.00	BR హైటెక్ - మాదాపూర్ 7.20,11.00,2.15,6.00,9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	విజేత 70 ఎ/సి - బోరబండ 7.45,11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	విమల్ 70 ఎంఎం - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 7.45,11.00,2.00,6.00,9.00	జగదాంబ 70 ఎంఎం - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	సాయిపూజ 70 ఎంఎం - సూరారం 11.00,2.00,6.00,9.00
ఏషియన్ ముక్త సెన్సేషన్ - ఖైరతాబాద్ 7.15,11.15,2.30,6.15,9.30	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 7.30,11.15,2.15,6.00,9.00
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	శ్రీకృష్ణ 70 - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి 70 ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00	రాఘవేంద్ర 70 - బి.బి.నగర్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70 - తార్నాక 7.45,11.00,2.00,6.00,9.00	ముకుంద్ 70 - మేడ్చల్ 7.45,11.00,6.00

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

సంగీత 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.30,6.00,9.30	అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 7.15,11.15,2.15,6.15,9.15	రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70ఎంఎం ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.30,9.30
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 7.30,11.30,2.45,6.30,9.45	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30


ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 7.50,8.40,11.10,11.25,11.40,2.40,3.30,6.05,6.35,9.35,9.50 తమిళ్: 8.05, 6.15
పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 8.00,11.35,12.15,3.10,6.45,7.25,10.20
ఎం.పి మాల్ - కాచిగూడ 8.10,8.30,11.35,12.05,3.40,6.45,7.15,10.20,10.50 హిందీ: 3.15 pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.40,10.00,11.35,12.15,3.20,3.40,3.50,6.55,7.25,10.30,11.00, తమిళ్: 8.30,12.05,7.15,10.50
నెక్లెస్ సత్య - కవాడిగూడ
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 9.15,9.30,1.00,1.15,4.10,4.20,4.30,7.15,7.30,10.20,10.35
ఏషియన్ రాధిక - కాప్రా 9.15,1.00,4.10,7.30,10.30 తమిళ్: 10.00,4.20
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 9.15,9.30,1.00,1.15,4.10,4.20,7.30,10.20,10.35

8.25,10.10,12.00,3.35,4.35,7.10,10.45,11.00
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 8.10,8.40,9.15,11.45,12.15,3.20,3.50,6.55,7.25,10.30,11.00, హిందీ : 7.15 pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 9.15,9.25,9.35,1.00,1.15,4.10,4.20,7.15,7.30,10.20,10.35
సినీ ప్లానెట్ - కొంపల్లి 9.15,9.30,1.00,1.15,4.10,4.20,7.15,7.30,10.30
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్ 9.15,9.25,9.35,1.00,1.15,4.10,4.20,7.15,7.30,10.20,10.35
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
యుకె సినీప్లెక్స్ - నాచారం

వెంకటరమణ పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00	ఏషియన్ ముక్త సెన్సేషన్ - ఖైరతాబాద్ 7.15,11.15,2.30,6.15,9.30
మెగా 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.30,9.30	రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	సూపర్ 70 - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

హిందీ వెర్షన్

రేపే బ్రహ్మాండమైన విడుదల



సాయిరాజా 70 - ముషీరాబాద్ 11.00,2.00,6.00,9.00
యాదగిరి 70 ఎంఎం - సంతోష్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ముక్తా రామకృష్ణ 35 - అబిడ్స్ 11.15,2.30,6.00,9.15	మెట్రో 70 - బహదూర్‌పుర 11.15,2.15,6.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 8.45,3.35,6.20,10.30
పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 8.00,10.10,11.40,3.20,4.40,7.00,10.40,11.10
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.10,8.30,9.35,11.50,12.10,3.30,3.50,6.55,7.10,7.30,10.30,10.50,11.10
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ 8.00,8.10,11.40,11.50,3.20,3.30,7.00,7.10,10.40,10.50
జిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.10,11.40,11.50,3.10,3.30,6.50,7.10,10.30,10.50
నెక్లెస్ సత్య - కవాడిగూడ 8.00,8.20,11.40,12.00,3.20,3.40,6.50,7.00,7.10,10.40,11.00
ఏషియన్ రాధిక - కాప్రా 1.20,10.35
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.20,7.30,10.40
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.00,12.30,4.40,7.30,11.00
సినిమాస్ - బాలానగర్ 9.00,12.30,4.00,7.30,11.00

40,7.00,10.40,11.10
ఎస్ఎమ్ఆర్ మాల్ - మియాపూర్ 8.30,12.10,3.50,7.30,11.10
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 8.00,8.30,9.45,11.40,12.10,3.20,3.50,7.00,7.05,10.30,10.40,11.10
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 8.00,8.30,11.40,12.10,3.30,3.50,7.00,7.30,10.40,11.10
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 8.30,12.10,3.50,7.30,11.10
అట్రియమ్ - గచ్చిబౌలి 8.00,10.10,11.40,3.30,4.40,7.00,10.40,11.10
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 8.00,11.40,3.20,7.00,10.40
సుధా - శాలిబండ 8.00,9.00,11.20,12.20,3.00,4.00,6.40,7.40,10.20,11.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 8.15,9.30,11.55,3.35,7.15,10.55
టి.ఎస్.ఆర్ - కొంపల్లి 8.15,8.45,11.35,12.05,3.00,3.15,6.40,6.55,10.35,11.05
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 3.05,10.05
ఏషియన్ ఎఆర్‌టి - వనస్థలిపురం 3.35,10.25
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.15,4.20,7.30,10.40
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.20,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15,4.20,7.30,10.40
5.00,8.15,10.00,11.15
ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 11.15,3.45,8.15,10.15
టివోలి - సికింద్రాబాద్ 8.20,1.10,3.30,7.20,10.40
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 9.45 pm
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.15,4.20,7.30,10.40
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
యుకె సినీప్లెక్స్ - నాచారం

SUPER HIT నేడే చూడండి



జ్యోతి 70 ఎంఎం - ఆర్.సి.పురం 11.00am

ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00am	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45am
పివిఆర్ - ఎర్రమంజిల్ 11.15am	సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఎస్.ఎమ్.ఆర్ - మియాపూర్ 5.15pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 5.20pm	సినిమాస్ - బాలానగర్ 1.50pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35pm	సినిమాస్ - చందానగర్ 5.00pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

శ్రీనివాస - కరీంనగర్ | ఉషా ప్రసాద్ - నిజామాబాద్ | రుక్మిణి 70 - సంగారెడ్డి
SRI LAKSHMI PICTURES 9885291789



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

108 అంబులెన్స్ రాకపోవడంపై వైద్యాధికారుల విచారణ




సంగారెడ్డి జీజీహెచ్‌లో విచారణ చేస్తున్న అడిషనల్ డైరెక్టర్ అమర్‌సింగ్, డీఎంహెచ్‌వో, అధికారులు

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా పుల్‌కల్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన వెంకటేశం(32) ఈ నెల 10వ తేదీన పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి వెళ్లాడు. ఆస్పత్రికి తరలించేందుకు కుటుంబసభ్యులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసినా వాహనం రాలేదు. దీంతో తోటి స్నేహితులే అతడిని సుమారు 40 కిలోమీటర్ల దూరం బైక్‌పైనే సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి క్యాజువాలిటీ తీసుకొచ్చారు. ఆస్పత్రికి వచ్చేలోపే వెంకటేశం మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. సమయానికి అంబులెన్స్ వస్తే వెంకటేశం బతికేవాడని స్నేహితులు, కుటుంబసభ్యులు ఆరోపించారు. అయితే ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని విచారణకు ఆదేశించింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ డా.అమర్‌సింగ్, స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, స్టేట్ 108 ప్రోగ్రాం ఆఫీసర్‌తో పాటు సంగారెడ్డి డీఎంహెచ్‌వో డా.నాగనిర్మల మంగళవారం జీజీహెచ్‌కు చేరుకొని విచారణ చేశారు. జీజీహెచ్ క్యాజువాలిటీ రికార్డులు పరిశీలించారు. ఫోన్ చేసినా 108 అంబులెన్స్ రాకపోవడానికి గల కారణాలను ఆరా తీశారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. వారి వెంట జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.మురళీకృష్ణ, ఆర్ఎంవోలు డా.వీరాంజనేయులు, డా.రవికుమార్ తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి సేవా పురస్కారానికి ఎంపికైన శేరి

చేర్యాల, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : చేర్యాల పట్టణానికి చెందిన శేరి బాలనారాయణ జాతీయస్థాయి సేవాపురస్కారానికి ఎంపికయ్యారు. కిరాణవర్తక సంఘం అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న ఆయన సామాజిక సేవలో రాణిస్తుండటాన్ని హైదరాబాద్ మనం ఫౌండేషన్ సంస్థ గుర్తించి బెస్ట్ సేవా గోల్డెన్ నంది నేషనల్ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక చేసింది.



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

దేవి 70 - ఆర్.టి.సి క్రాస్‌రోడ్స్ 8.00 am	సుదర్శన్ 35 - ఆర్.టి.సి క్రాస్‌రోడ్స్ 7.30 am

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15	శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట 1.15,2.15,6.15,9.15
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45	రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.15	నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.15,9.30

తాళ్ళూరి 70 ఎ/సి - ఇసిఐఎల్ 11.15,6.15	మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.20,5.35,7.45
ఎ.ఎం.బి - గచ్చిబౌలి 1.10,7.05
పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00am,10.50pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40,4.40,10.50
10.55 am,11.05pm
గలేరియా - పంజాగుట్ట 10.25am 10.50pm
10.40 am,11.00pm
10.00 am,10.55pm
10.20am,11.00pm
అట్రియమ్ - గచ్చిబౌలి 10.00am,7.15pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,2.40,6.25
10.25,4.50,10.50
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.10,4.35,10.40
సుధ - శాలిబండ 10.30,4.55,11.20
టి.ఎస్.ఆర్ - కొంపల్లి 10.20,4.20,7.20
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.05,1.15,7.20
10.10,4.30,7.35
10.10am,10.50pm
ART సినిమాస్ - ఎల్.బి.నగర్ 10.20,1.00,4.15,7.15
మూవీమ్యాక్స్ - మౌలాలి 11.00,5.30,9.00
UK సినీప్లెక్స్ - నాచారం 10.00,4.35,11.05
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.15,4.20,7.25
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.25,1.40,5.00

GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 3వ వారం



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్	ఆరాధన 70 ఎ/సి - తార్నాక	విమల్ 70 ఎ/సి - బాలానగర్
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ	ఈశ్వర్ 70 - అత్తాపూర్	వైజయంతి 70 ఎ/సి - నాచారం	శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి	శివశక్తి 70 ఎంఎం - కాప్రా	సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్	శ్రీ కృష్ణ 70 ఎ/సి - అలియాబాద్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి	BR హైటెక్ - మాదాపూర్	జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	సాయిరంగ 70 - మియాపూర్	విజేత 70 ఎ/సి - బోరబండ	రాఘవేంద్ర 70 ఎ/సి - బిబినగర్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ		యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
సంగీత 70 - ఆర్.సి.పురం	రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్	వెంకటేశ్వర - గుమ్మడిదల

ఎం.పి మాల్ - కాచిగూడ	ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
జిఎస్ఎమ్ - మదీనగూడ	అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	షా షహెన్‌షా - చింతల్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
అశోకా హాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఏషియన్ రాధిక - కాప్రా	UK సినీప్లెక్స్ - నాచారం
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంత్రామాల్ - అత్తాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
ఆర్.కె. - బంజారాహిల్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	జీఎస్ఆర్ మాల్ - కూకట్‌పల్లి	సెన్సేషన్ - ఖైరతాబాద్

హిందీ వెర్షన్	సాయిరాజా 70 - ముషీరాబాద్	మంత్రామాల్ - అత్తాపూర్	టివోలి - సికింద్రాబాద్
రామకృష్ణ 70 ఎంఎం - ఆబిడ్స్	నెక్లెస్ సత్య - కవాడిగూడ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	టి.ఎస్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఎం.పి మాల్ - కాచిగూడ	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	సెన్సేషన్ - ఖైరతాబాద్
GEETHA FILM DISTRIBUTERS			వెంకటరమణ పద్మావతి - కాచిగూడ





రేజింతల్ సిద్దివినాయక స్వామి ఆలయంలో దర్శనానికి బారులు తీరిన భక్తులు, ఆలయంలో స్వామివారు

సంకష్ట చతుర్థి పూజలు

న్యాల్‌కల్/పటాన్‌చెరు రూరల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : అంగారక సంకష్టహర చతుర్థి సందర్భంగా మంగళవారం సిద్ధి వినాయక ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలంలోని రేజింతల్ సిద్ధివినాయక, పటాన్‌చెరురూరల్ పరిధిలోని రుద్రారం గణేష్‌గడ్డ సిద్ధి గణపతి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఈ ఆలయాల్లో పురోహితులు తెల్లవారుజామునే విశేష అభిషేక కార్యక్రమాలను నిర్వహించి, ప్రత్యేక పూజలను చేశారు. విశేష అలంకరణలో స్వామివారు దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు. గంటల తరబడి క్యూలైన్లు వేచిఉండి దర్శనం చేసుకుని మొక్కులను చెల్లించుకున్నారు. రేజింతల్ ఆలయాన్ని ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా న్యాయాధికారి భవానీచంద్ర, జహీరాబాద్ సీనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి కవితాదేవి సందర్శించి ప్రత్యేక పూజలను చేశారు. ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



రుద్రారం గణేష్‌గడ్డ ఆలయంలో భక్తుల రద్దీ

క్రైం కార్నర్

రాఖీ పండుగకని అమ్మగారి ఊరెళ్లగా.. ఇంట్లో చోరీ

● రూ.5 లక్షల నగదు, బంగారు ఆభరణాలు అపహరణ



డాగ్‌స్క్వాడ్‌తో ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

జగదేవ్‌పూర్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): రాఖీ పండుగకు ఊరికి వెళ్లి వచ్చేసరికి గుర్తుతెలియని దుండగులు ఇళ్లను గుల్ల చేశారు. భారీ నగదుతో పాటు, వెండి, బంగారు ఆభరణాలు అపహరించారు. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జగదేవ్‌పూర్ మండలం నిర్మల్‌నగర్ గ్రామానికి చెందిన కర్రె మాధవి భర్త ఏడాది క్రితం మృతిచెందాడు. ఇద్దరు పిల్లలను చదివిస్తూ గ్రామంలోనే ఉంటుంది. రైతు బీమా డబ్బు రూ.ఐదు లక్షలు రావడంతో బంధువులకు ఇచ్చింది. వారు ఈ నెల ఒకటిన తిరిగి ఐదు లక్షలు ఇచ్చేశారు. నగదును, 12 తులాల వెండి గొలుసు, అర తులం బంగారు రింగు ఇంట్లో బీరువాలో భద్రపరిచింది. రాఖీ పండుగ సందర్భంగా శనివారం ఇంటికి తాళం వేసి అమ్మగారి ఊరైన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మూడు చింతలపల్లి మండలం యాదారాసిపల్లి గ్రామానికి వెళ్లింది. సోమవారం ఉదయం మాధవి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడంతో స్థానికులు చూసి ఆమెకు సమాచారమిచ్చారు. వెంటనే గ్రామానికి చేరుకొని ఇంటిలో చూడగా నగదు, వెండి, బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితురాలు మాధవి లబోదిబోమంటూ రోదించింది. జగదేవ్‌పూర్ ఎస్‌ఐ కృష్ణారెడ్డికి సమాచారమివ్వగా, సీఐ మహేందర్‌రెడ్డి పోలీసులతో పాటు, క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్‌తో గ్రామానికి చేరుకుని మాధవి ఇళ్లంతా తిరిగి వేలిముద్రలు, ఆధారాలు సేకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మెదక్, కరీంనగర్ వరంగల్ జిల్లాలతో పాటు హైదరాబాద్ నగరంలో దొంగతనాలు చేసి పలుమార్లు జైలుకు వెళ్లిన అంతర్ జిల్లా దొంగను అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నట్లు సిద్దిపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం రాయవరం గ్రామానికి చెందిన డపేట బాల్‌లింగం అలియాస్ లింగం అలియాస్ బాబు అలియాస్ ప్రవీణ్(30)పై జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లో 80కిపైగా దొంగతనం కేసులు నమోదయ్యాయని తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండలం రంగాధాంపల్లి విఘ్నేశ్వరనగర్‌కు చెందిన ఓ వ్యక్తి ఇంట్లో ఐదు తులాల బంగారం, మరో ఐదు తులాల నగలు దొంగలించారనే ఫిర్యాదుతో త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ కేసు దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు. సీసీ కెమెరాల ఆధారంగా మంగళవారం బీజేఆర్ చౌరస్తా వద్ద బంగారం అమ్మడానికి వచ్చి బ్యాగ్ వేసుకొని నిలబడి ఉండగా సిబ్బంది సహకారంతో చాకచక్యంగా పట్టుకున్నారని పేర్కొన్నారు. నిందితుడు వద్ద నుంచి పది తులాల బంగారం సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్, ఎస్‌ఐ వెంకటేశ్వర్లు, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

అదృశ్యమైన యువతి చెరువులో శవమై..



శ్రావణి (ఫైల్)

తూప్రాన్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): షాపునకు వెళ్లస్తానని ఇంట్లోంచి వెళ్లిన యువతి అదృశ్యం కాగా, మంగళవారం చెరువులో శవమై లభ్యమైన సంఘటన తూప్రాన్ పట్టణంలో చోటుచేసుకున్నది. ఎస్‌ఐ శివానందం కథనం ప్రకారం.. మాసాయిపేటకు చెందిన గుడ్డి లక్ష్మి తన ఇద్దరు కూతుర్లతో తూప్రాన్‌లో నివాసముంటుంది. చిన్నకూతురు శ్రావణి(18) గతేడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరి అనారోగ్యంతో చదువును మధ్యలోనే ఆపేసింది. సోమవారం తల్లి లక్ష్మి ఇళ్లల్లో పనులు చేసేందుకు వెళ్లగా, కూతురు శ్రావణి ఇంటి వద్దనే ఉంది. తల్లి ఇంటికి వచ్చే సమయంలో బయటకు వెళ్తుండగా, ఎక్కడికని లక్ష్మి అడగగా షాపునకు అని చెప్పి వెళ్లిపోయింది. సాయంత్రం వరకు రాకపోవడంతో సోమవారం తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసును నమోదు చేసుకున్నారు. కాగా, మంగళవారం తూప్రాన్ పెద్దచెరువులో శ్రావణి మృతదేహం తేలింది. తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శివానందం తెలిపారు.

కులం పేరుతో దూషించారని ఫిర్యాదు

శివ్వంపేట, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : తమ భూమిలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకుంటుండగా అడ్డుకుని, కులం పేరుతో దూషించారని ఆరోపిస్తూ బాధితులు పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేసిన ఘటన మంగళవారం పాంబండలో చోటు చేసుకున్నది. బాధితుల వివరాలు మేరకు.. మండల పరిధిలోని పాంబండ గ్రామంలో సర్వే నంబర్ 128లో ఇదే గ్రామానికి చెందిన పదిమంది దళిత కుటుంబాలు 30 సంవత్సరాల క్రితం బండమీదపల్లి బత్తుల వీరయ్య, పాంబండ గ్రామానికి చెందిన దొడ్ల యశ్వంత్ దగ్గర 29 గుంటలను కొనుగోలు చేసి, గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. అయితే దళిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, వారు నిర్మాణం చేపట్టారు. గ్రామానికి చెందిన ఆంజనేయులు, మల్లేష్, దశరథ్ చిన్న మల్లేష్, పోచయ్య అక్కడికి వచ్చి ఈ భూమి తమది అని బూతులు తిడుతూ, కులం పేరుతో దూషించి, దాడికి పాల్పడ్డారని బాధిత మహిళలు ఆరోపించారు. కులం పేరుతో దూషించిన వ్యక్తులపై తక్షణమే కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలని బాధిత మహిళలు డిమాండ్ చేశారు. వారి వెంట సీఐటీయూ జిల్లా కార్యవర్గసభ్యుడు మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇంటి పేరుతో రాత్రివేళ ఇసుక తరలింపు

● పట్టుకున్న పోలీసులు... తహసీల్దార్‌కు ఫిర్యాదు

● జరిమానాపై బాధితుల వాగ్వాదం

వెల్దుర్తి, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇంటి పేరుతో రాత్రివేళ ఇసుక తరలిస్తుండడంతో జరిమానా విధించగా తహసీల్దార్‌తో వాగ్వాదం నెలకొన్న సంఘటన వెల్దుర్తిలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. ఈనెల 7న తెల్లవారుజామున వెల్దుర్తి మండలంలోని మేల్లూరు గ్రామ శివారు హల్దీవాగు నుంచి చిన్నశంకరంపేట మండలంలోని భాగిర్తీపల్లికి చెందిన సిద్ధిరాములు ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తున్నాడు. వెల్దుర్తి పోలీసులు పట్టుకుని ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి తహసీల్దార్ బాలలక్ష్మికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆమె ట్రాక్టర్‌కు రూ.20 వేల జరిమానా విధించారు. దీంతో ట్రాక్టర్‌కు సంబంధించిన వ్యక్తులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి ఇందిరమ్మ ఇంటికి ఇసుకను తెసుకెళ్తున్నామని, రూ.20 వేల జరిమానా చెల్లించమంటే ఎలా చెల్లిస్తామని తహసీల్దార్‌తో వాగ్వాదానికి దిగారు. పోలీస్, రెవెన్యూ శాఖ అనుమతులతో పగటి వేళల్లో ఇసుకను తీసుకెళ్లాలని తహసీల్దార్ బదులిచ్చారు.



చెదిరిన చరిత్ర

ముత్యంరాయుడి ఆనవాళ్లు నేలమట్టం

ఐదు వందల ఏళ్ల నాటి కోట శిథిలం

గుప్త నిధుల కోసం తవ్వకాలతో ధ్వంసం

ఆరు బురుజుల్లో మిగిలింది ఒక్కటే

సిద్దిపేట రూరల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : నారాయణరావుపేట గ్రామానికి సమీపంలో దట్టమైన అటవీ ప్రాంతంలో ముత్యంరాయుడు తన కోటను నిర్మించుకున్నాడు. కోట చుట్టూ ఆరు బురుజులు ఉండేవని, వాటిని బంగ్లా బురుజు, మూల బురుజు, బావి బురుజు, బోగందాని బురుజు, మైసమ్మ బురుజు, చీకటి బురుజుగా పిలిచేవారని గ్రామస్థులు చెబుతారు. కోట పక్కనే ప్రజల తాగునీటి, సాగునీటి అవసరాల కోసం ఒక చెరువు తవ్వించాడని, దాన్ని ఇప్పటికీ ముత్యంపేట చెరువుగా పిలుస్తున్నారని పేర్కొన్నారు. శత్రువులు రాకుండా ఈ చెరువులో మొసళ్లను పెంచేవారని ప్రచారంలో ఉంది. కాలక్రమంలో కోట, బురుజులు ఒక్కొక్కటిగా కూలిపోయాయి. ప్రస్తుతం కేవలం మైసమ్మ బురుజు మాత్రమే మిగిలింది. ముత్యంరాయుడు మైసమ్మ దేవతను పూజించేవాడని, కోట లోపల ఆ ఆలయం ఉంది. ప్రస్తుతం దుర్గమ్మ పూజారులు ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కాకతీయుల కాలం నాటి వాస్తుశిల్పాలతో ఈ కోట నిర్మించబడిందని చరిత్రకారుల ద్వారా తెలుస్తోంది.

గుప్త నిధుల కోసం తవ్వకాలు

కోట, బురుజులు శిథిలావస్థకు చేరుకోవడంతో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగాయి. కొందరికి నిధులు దొరికాయని, వారి ఎదుగుదలకు కారణం అవేనని ఇప్పటికీ గ్రామంలో ప్రచారంలో ఉన్నది. గతంలో ప్రభుత్వ కాంట్రాక్టర్లు భవనాలు, డ్రైనేజీల నిర్మాణం కోసం కోట రాళ్లను కొల్లగొట్టారని, అప్పట్లో ప్రశ్నించేవారు లేకపోవడంతో చారిత్రక ఆనవాళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని గ్రామస్థులు తెలిపారు. చరిత్రకు ఆధారంగా మిగిలింది ముత్యంపేట చెరువు, మైసమ్మ బురుజు మాత్రమే. ముత్యంరాయుడి చరిత్రపై పూర్తిస్థాయిలో పరిశోధన చేసి, పాఠ్యాంశంగా మార్చాలని అప్పట్లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొండి మల్లారెడ్డి ప్రయత్నం చేశారు. ఆయన కృషితోనే ఈ ప్రాంత ప్రాముఖ్యత బయటపడింది.

నేటి తరాలకు తెలిసేలా చేయాలి



ముత్యంపేట బురుజులు, కోట బంగ్లా ఆనవాళ్లు మా చిన్నతనంలో చూసినం. ఆ శిథిలమైన ప్రాంతానికి ఇంత చరిత్ర ఉందని చాలా మందికి తెలియదు. ముత్యంరాయుడి ఆదర్శ పోరాటాలు, ప్రజలకు అందించిన సేవలపై నేటి తరాలకు తెలియజేయాలి. ప్రభుత్వం చొరవ తీసుకుని పురావస్తుశాఖ ద్వారా అధ్యయనం చేయించాలి. ఇప్పటికే కోట, బురుజులు పూర్తిస్థాయిలో నెలమట్టం అయ్యాయి. చరిత్రకు ఆధారంగా మిగిలిన మైసమ్మ బురుజును కాపాడాలి.

\- కొంగరి కనకయ్య, నారాయణరావుపేట

రాష్ట్రానికి ఎరువులు సరఫరా చేయాలి

● కేంద్ర మంత్రిని కోరిన మంత్రి, ఎంపీ

నారాయణఖేడ్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రానికి అవసరమైన మేరకు ఎరువులు సరఫరా చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ కోరారు. వారు మంగళవారం ఢిల్లీలో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి అనుప్రియ పటేల్‌ను కలిశారు. రాష్ట్రంలో పండిస్తున్న పంటలు, ఎరువుల ఆవశ్యకతను ఆమెకు వివరించి ఎరువుల కొరత లేకుండా అవసరాలకు తగిన మేరకు సరఫరా చేయాలని కోరారు.



కేంద్ర మంత్రి అనుప్రియపటేల్‌తో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ సురేష్ షెట్కార్

ఉత్తమ నార్కొటిక్ ట్రైనర్‌గా రాజేశ్వర్

సంగారెడ్డి క్రైం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఉత్తమ నార్కొటిక్ ట్రైనర్‌గా కొంక రాజేశ్వర్ ఎంపికయ్యారు. మాదక ద్రవ్యాలపై అవగాహన శిక్షణ కార్యక్రమాలను జిల్లాలో ఇటీవల నిర్వహించారు. ఇందుకుగానూ హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంగళవారం యాంటీ నార్కొటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య చేతుల అవార్డుతో పాటు రూ.10వేల నగదు అందజేశారు.



అవార్డు అందుకుంటున్న రాజేశ్వర్

ఆర్థిక అక్షరాస్యతే ఆర్‌బీఐ లక్ష్యం: జీఎం

గుమ్మడిదల, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): దేశ ఆర్థిక ప్రతిష్టను, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) కృషి చేస్తోందని ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ సుప్రభాత్ తెలిపారు. వంద శాతం ఆర్థిక అక్షరాస్యతతోనే ఈ లక్ష్యం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. గుమ్మడిదలలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత సాధన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతీఒక్కరు బ్యాంకింగ్ సేవలపై అవగాహన కలిగి ఉండాలని, డిజిటల్ చెల్లింపులు అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి ప్రభుత్వ పథకాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆర్‌బీఐ సూచనల మేరకు ప్రతి మారుమూల గ్రామంలో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేపై దాడికి యత్నం

● కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్య చిచ్చురేపిన వాట్సాప్ పోస్టులు

పెద్దశంకరంపేట, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిపై కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి యత్నించారు. మంగళవారం చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటలోని ఓ వాట్సాప్ గ్రూప్‌లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు ఒకరిపై మరొకరు వ్యక్తిగత దూషణలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పెద్దశంకరంపేటలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఇంటి ఎదుట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. అదే సమయంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్‌తో కలిసి అక్కడికి రావడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే వాహనాన్ని అడ్డుకుని దాడికి యత్నించారు. అక్కడే ఉన్న ఎస్సై ప్రవీణ్‌రెడ్డి తన సిబ్బందితో వారిని చెదరగొట్టారు. అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి వచ్చి ఇరువర్గాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాట్సాప్ గ్రూపుల్లో ఎవరైనా వ్యక్తిగత దూషణలకు పాల్పడితే, గ్రూప్ అడ్మినిలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రూపుల్లో వ్యక్తిగత దూషణలు, ఇతర పోస్టులు వస్తే అడ్మిని వాటిని వెంటనే తొలగించాలని సూచించారు.



పెద్దశంకరంపేటలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కారును చుట్టుముట్టిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

అద్దె భవనాల్లో అంగన్‌వాడీలు

● ఇరుకు గదుల్లో కొనసాగుతున్న వైనం

● అరకొర వసతులతో గర్భిణులు, చిన్నారులకు ఇబ్బందులు

చిన్నకోడూరు, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : చిన్నకోడూరు మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నాయి. ముఖ్యంగా సొంత భవనాలు లేని కేంద్రాలను ఇరుకు గదుల్లో, అరకొర వసతులతో నడుపుతుండడంతో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన వసతులు లేకపోవడం వల్ల పిల్లలను అంగన్‌వాడీలకు పంపేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు.





చిన్నకోడూరులో అద్దెభవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రం-1, స్లాబ్‌కే పరిమితమైన అంగన్‌వాడీ కేంద్రం భవనం

ఏడు అద్దె భవనాల్లో..

చిన్నకోడూరు మండలంలో మొత్తం 54 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 28 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉండగా, 19 కేంద్రాలు రెంట్ ఫ్రీ భవనాల్లో కొనసాగుతున్నాయి. మిగిలిన ఏడు కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయి. చిన్నకోడూరులో ఉన్న ఐదు కేంద్రాలకు గాను నాలుగు అద్దె భవనాల్లోనే ఉన్నాయి. రంగాయిపల్లి, ఇబ్రహీంనగర్, శంకరాయకుంటలలో కూడా అద్దె భవనాల్లోనే కేంద్రాలు నడుస్తున్నాయి. ప్రభుత్వం నెలకు రూ.వెయ్యి అద్దె చెల్లిస్తోంది. అద్దె ఆ మొత్తం కంటే ఎక్కువగా ఉంటే అంగన్‌వాడీ టీచర్లే మిగిలిన డబ్బు భరించాల్సి వస్తోంది.

నిలిచిపోయిన భవన నిర్మాణాలు

అద్దె భవనాల్లో ఉన్న కొన్ని కేంద్రాలకు గతంలో భవనాలు మంజూరైనా పనులు అసంపూర్తిగా ఉన్నాయి. మరికొన్నింటికి పనులు అసలు ప్రారంభం కాలేదు. చిన్నకోడూరులోని రెండు కేంద్రాల భవన నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయి. అద్దె భవనాల్లో కనీస మౌలిక సదుపాయాలు, ఆట స్థలం, ఇతర పరికరాలు లేకపోవడంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేయాలని, భవనాలు లేని కేంద్రాలకు కొత్తవి మంజూరు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

కోహీర్ భీమ్‌నగర్‌లో శిథిల భవనంలో అంగన్‌వాడీ



కోహీర్ ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : కోహీర్ మున్సిపల్ పట్టణంలోని భీమ్‌నగర్ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో భవనం ఎప్పుడు కూలిపోతుందోనని చిన్నారుల తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ శిథిల భవనం స్థానంలో కొత్త భవనం నిర్మించాలని స్థానికులు గతంలో ప్రభుత్వాన్ని కోరారు. దీంతో మూడేళ్ల క్రితమే ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. పాత భవనం పక్కనే కొత్త భవన నిర్మాణం పూర్తయినా, అందులోకి అంగన్‌వాడీ కేంద్రాన్ని మార్చడం లేదు. ఈ భవనం నిర్మించిన కాంట్రాక్టర్‌కు ఇంకా బిల్లులు చెల్లించాల్సి ఉందని, అందుకే భవనాన్ని అప్పగించడం లేదని తెలిసింది. శిథిలావస్థకు చేరుకున్న భవనంలోనే పిల్లలకు బోధన కొనసాగిస్తుండడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు భారీ వర్షాలు కురుస్తున్న వేళ, భవనం కూలిపోతే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.

చేయి చేయి కలిపి.. చెరువును బాగుచేసుకుని..

● దుబ్బ చెరువుకు పూర్వ వైభవం తెచ్చేందుకు రాంపూర్ రైతుల ముందడగు

● విరాళాలు వేసుకుని కట్టుకాల్వకు మరమ్మతులు

అల్లాదుర్గం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యంతో చెరువు నిర్వీర్యంగా మారడంతో రైతులు చేయిచేయి కలిపి బాగుచేసుకునేందుకు ముందుకువచ్చారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం రాంపూర్‌లోని దుబ్బ చెరువులోకి ఎగువన ఉన్న కాయిదంపల్లిలోని ఊరచెరువు నుంచి గొలుసుకట్టు కాల్వల ద్వారా నీరు చేరుతుంది. ఊరచెరువు నుంచి తొలుత ఎర్రకుంటకు నీరు చేరుకుని అక్కడి నుంచి కట్టుకాల్వ ద్వారా దుబ్బ చెరువులోకి చేరుతుంది. అయితే, అధికారుల అలసత్వం వల్ల కట్టుకాలవ పూడికతో, పిచ్చిమొక్కలతో నిండిపోయింది. దీంతో నీరు చెరువులోకి రాకుండా పక్కనే ఉన్న పొలాల్లోకి ప్రవహించి పంటలను ముంచేస్తున్నది. గతంలో కూడా రైతులు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు లేకపోవడంతో చెరువు నిండలేదు. ఈసారి కూడా అధికారులు స్పందించకపోవడంతో రైతులే స్వయంగా మరమ్మతు పనులు చేపట్టారు. ఆయకట్టు రైతులు విరాళాలు సేకరించుకొని, రెండు ఎక్స్‌కవేటర్‌లతో కట్టుకాల్వలో పేరుకుపోయిన మట్టిని, పిచ్చి మొక్కలను తొలగించే పనికి మంగళవారం శ్రీకారం చుట్టారు. అధికారులు స్పందించి వేసవిలో మరమ్మతులు చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాయిదంపల్లి ఊరచెరువు నిండి అలుగు పారుతున్నప్పటికీ కట్టుకాల్వలో పూడిక కారణంగా దుబ్బ చెరువులోకి నీరు చేరక బోసిపోయిందని రైతులు తెలిపారు. అందుకే విరాళాలు వేసుకుని మరమ్మతులు చేసుకుంటున్నామని, ఇకపై దుబ్బ చెరువులోకి నీరు చేరి, తమ పంటలు సస్యశ్యామలం అవుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





ఎర్రకుంట కట్టుకాల్వకు గండి పడి వృథాగా పోతున్న నీరు,పిచ్చిమొక్కలు, మట్టిని తీస్తున్న ఎక్స్‌కవేటర్

న్యూస్ బాక్స్

గ్రామ మొదటి సర్పంచ్ హఠాన్మరణం


విఠల్ రెడ్డి(ఫైల్)

శివ్వంపేట, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నవాబ్ పేట్ గ్రామ మొట్టమొదటి మాజీ సర్పంచ్ ఏనుగు విఠల్ రెడ్డి(70) మంగళవారం హఠాన్మరణం చెందారు. ఉమ్మడి గోమారం పంచాయతీ నుంచి నవాబ్ పేట్ పంచాయతీగా ఏర్పడ్డ తర్వాత 1981లో ఏనుగు విఠల్‌రెడ్డి మొట్టమొదటి సర్పంచ్‌గా గెలుపొందారు. తన పనితీరుతో ప్రజాభిమానాన్ని పొందారు. విఠల్‌రెడ్డి భార్య కళావతి ఎంపీటీసీగా, కొడుకు అశోక్ రెడ్డి తాజా మాజీ సర్పంచ్‌గా గ్రామానికి సేవలందించారు. విఠల్ రెడ్డి మరణం పై ఎమ్మెల్యే సునీతారెడ్డితో పాటు వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

శ్రావణిదేవికి డాక్టరేట్



పటాన్‌చెరు రూరల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్‌ఈ) విభాగం పరిశోధక విద్యార్థిని యర్రారపు శ్రావణిదేవి డాక్టరేట్‌కి అర్హత సాధించారు. 'డేటా ఆగ్మెంటేషన్, ట్రాన్స్ఫర్ లెర్నింగ్ టెక్నిక్ లను ఉపయోగించి రెటీనా ఇమేజ్ సింథసిస్, వర్గీకరణపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె పరిశోధన వైద్య చిత్ర విశ్లేషణ రంగానికి, ముఖ్యంగా నేత్ర వైద్యంలో గణనీయమైన సహకారాన్ని అందిస్తోంది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సీఎస్‌ఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. ఫణికుమార్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్‌ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, తదితరులు డాక్టర్ శ్రావణిదేవిని ప్రశంసించారు.

రామానాయుడు కళాశాలలో ఆరు నెలల వ్యవసాయ కోర్సు

కౌడిపల్లి, ఆగష్టు(ఆంధ్రజ్యోతి)12: డాక్టర్ డి రామానాయుడు వ్యవసాయ విజ్ఞాన జ్యోతి కళాశాలలో మంగళవారం ఒకేషనల్ ఆరు నెలల శిక్షణ కార్యక్రమాన్ని సంస్థ అడ్వైజరీ కమిటీ చైర్మన్ అచ్చుతరాం ప్రసాద్ నూజివీడు సీడ్స్ ప్రొడక్షన్ మేనేజర్ శ్రీనివాస్ ప్రారంభించారు. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఆరు నెలల పాటు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇస్తారన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మెదక్ అర్బన్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): విద్య, వైద్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఓ గార్డెన్‌లో 223 మంది లబ్ధిదారులకు రూ.63 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రోహిత్‌రావు మాట్లాడుతూ.. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్, కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, నేతలు పాల్గొన్నారు

అభివృద్ధి కోసమే వార్డుల్లో పర్యటన

● కాంగ్రెస్ నేత ఆవుల రాజిరెడ్డి

నర్సాపూర్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): క్షేత్ర స్థాయిలో నేరుగా ప్రజల ద్వారా సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకువచ్చేందుకే నర్సాపూర్‌లో వార్డుల వారీగా పర్యటన చేస్తున్నట్లు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవులరాజిరెడ్డి పేర్కొన్నారు. వార్డుల పర్యటనలో భాగంగా మంగళవారం 6,7 వార్డులలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో మురికికాల్వల పరిస్థితి, సీసీరోడ్ల గురించి ఆరా తీశారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

పుల్‌కల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు జ్ఞానానికి ద్వారాలని, విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని జేఎన్టీయూ ప్రిన్సిపాల్ గుగులోత్ నరసింహ అన్నారు. గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని చౌటకూర్ మండలం సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ నరసింహ డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

నిలువ నీడ లేదయా..!



● బస్ షెల్టర్ లేక ఇక్కట్లు

సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో బస్ షెల్టర్ లేక ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు అద్దం పట్టే దృశ్యాలు ఇవి. ఎండ, వాన, చలి.. ఇలా ఏ కాలమైనా అవస్థలు మాత్రం తప్పడం లేదు. గంటల తరబడి నిలబడి బస్సుల కోసం నిరీక్షిస్తున్నారు.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి, సంగారెడ్డి



బీజేపీ, హిందూసంఘాల నాయకుల ముందస్తు అరెస్టులు


రామచంద్రాపురంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డిని గృహనిర్బంధం చేసిన పోలీసులు


మెదక్ జిల్లా చిన్నశంకరంపేటలో బీజేపీ నాయకులను అరెస్టు పీఎస్‌కు తరలించిన పోలీసుల

హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ ఆలయం కూల్చివేతకు నిరసనగా హిందూసంఘాలు మంగళవారం చలో జూబ్లీహిల్స్ కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా సంగారెడ్డి, మెదక్ జిల్లాల నుంచి పలు హిందూ సంఘాల నాయకులు, బీజేపీ కార్యకర్తలు తరలివెళ్తారన్న సమాచారంతో పోలీసులు ఎక్కడికక్కడ ముందస్తుగా వారిని అదుపులోకి తీసుకుని అరెస్టులు చేశారు. అరెస్టు చేయడాన్ని హిందూసంఘాలు, బీజేపీ నాయకులు ఖండించారు.

- న్యూస్‌నెట్‌వర్క్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి)

పలు మండలాల్లో తిరంగా ర్యాలీ



నార్సింగిలో బీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ


జిన్నారంలో ర్యాలీలో బీజేపీ నాయకులు, పోలీసులు

చేగుంట/నిజాంపేట, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రధాని మోదీ భారతీయుల సత్తాను ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని బీజేపీ మెదక్, సిద్దిపేట జిల్లాలాల అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్, బైరి శంకర్ ముదిరాజ్‌లు పేర్కొన్నారు. మంగళవారం బీజేపీ చేర్యాల మండల శాఖ అధ్యక్షుడు శిర్నా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నార్సింగ్ మండల కేంద్రంలోని పురవీధుల గుండా పాఠశాల విద్యార్థులతో 300 మీటర్ల జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. నిజాంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పార్టీలకతీతంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నిజాంపేట మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలని పేర్కొన్నారు.

● **జిన్నారం:** జిన్నారంలో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుడు జగన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సీఐ నయిమోద్దీన్, ఎస్ఐ హన్మంతు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి యువత పాటుపడాలి


మెదక్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ అర్బన్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): యువత దేశాభివృద్ధికి పాటుపడాలని మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ పిలుపునిచ్చారు. ప్రపంచ యువజన దినోత్సవం మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా దేశ సుస్థిరాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ప్రవీణ్‌కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసకావొద్దు: డీఎస్పీ

సంగారెడ్డి అర్బన్/సంగారెడ్డి రూరల్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్యగౌడ్ సూచించారు. సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాలు, రోటరీ క్లబ్ మంజీర్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ర్యాగింగ్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎంఎన్ఆర్ యూనివర్సిటీ సలహాదారు డా. సత్యనారాయణ, అకాడమిక్ డైరెక్టర్ డా. రవికుమార్‌లు సూచించారు. సంగారెడ్డి మండలం ఫసల్‌వాది శివారులోని ఎంఎన్ఆర్ క్యాంపస్‌లోని ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సంగారెడ్డి రూరల్ సీఐ కాంతికుమార్, ఎస్ఐలు రవీందర్, హరిక, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

● **జిన్నారం:** జిన్నారం ఎస్టీ గురుకుల కళాశాలలో ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రపంచ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశంలో యువశక్తి సద్వినియోగం, విద్య, ఉపాధి అవకాశాలు అభివృద్ధిలో యువజనుల పాత్రపై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ముమ్మరంగా పోలీసుల తనిఖీలు


తూప్రాన్ ఆర్టీసీ బస్టాండ్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్

తూప్రాన్/మనోహరాబాద్/చిన్నశంకరంపేట, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని తూప్రాన్ పట్టణంలో బాంబు స్క్వాడ్ బృందం మంగళవారం తనిఖీలు చేట్టింది. తూప్రాన్ ఎస్ఐ-3 యాదగిరి ఆధ్వర్యంలో మెదక్ నుంచి విచ్చేసిన బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందం ముమ్మరం తనిఖీలు చేపట్టింది. ప్రజలు అధికంగా ఉండే ఆర్టీసీ బస్టాండ్, ఇతర ప్రదేశాల్లో తనిఖీలు చేశారు. మనోహరాబాద్ రైల్వే స్టేషన్‌లో బాంబ్ డిస్పోసల్ టీం తనిఖీ చేపట్టారు. ఏఎస్ఐ రాంబాబు ఆధ్వర్యంలో బాంబ్ స్కాడ్ విస్తృత తనిఖీలు చేశారు. రైల్వే స్టేషన్‌లో ప్రజలకు భద్రత పై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. చిన్నశంకరంపేట మండలంలోని మిర్జాపల్లి రైల్వే స్టేషన్‌లో మంగళవారం బాంబు స్క్వాడ్ జగిలాల తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో చిన్నశంకరంపేట పోలీసులు, బాంబు స్క్వాడ్ పోలీసులు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు

తూప్రాన్/జహీరాబాద్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): తూప్రాన్ టోల్‌ప్లాజా వద్ద మంగళవారం డీఎస్పీ నరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. తనిఖీలో తూప్రాన్ ఎస్ఐ శివానందం, యాదగిరి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని చందానగర్‌లోగల ఖజానాజ్యూవెలర్స్ దుకాణంలో మంగళవారం చోరీకి పాల్పడిన దుండగులు పరారైన నేపథ్యంలో జహీరాబాద్ డీఎస్పీ సైదానాయక్, పట్టణ సీఐ శివలింగం నేతృత్వంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి వై జంక్షన్‌వద్ద పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనఖీ చేశారు. తనఖీల్లో ఎస్ఐలు వినయ్‌కుమార్,రాజేందర్‌రెడ్డి,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

పీఎంశ్రీ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలి

చేగుంట/పెద్దశంకరంపేట, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): పీఎం శ్రీ నిధులను సక్రమంగా పాఠశాలకు వినియోగించుకోవాలని ఉపాధ్యాయులకు మెదక్ డీఈవో రాధాకిషన్ ఆదేశించారు. మంగళవారం చేగుంట మండల పరిధిలోని చందాయి పేట జడ్పీహెచ్ఎస్‌తో పాటు ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలో ఉపాధ్యాయ బోధన తీరునుపరిశీలించారు. గ్రామంలో వృథాగా ఉన్న పాత పాఠశాల భవనాన్ని, ప్రభుత్వ హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. పెద్దశంకరంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల బోధన అభ్యాసన సామగ్రి(టీఎల్‌ఎం) మేళాను డీఈవో రాధాకిషన్ పరిశీలించారు.

● **నర్సాపూర్:** కృత్యాధార బోధన ద్వారా విద్యార్థులకు అర్థవంతంగా, ఆలోచనాత్మకంగా ఉంటుందని మెదక్ జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్సాపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో నర్సాపూర్, శివ్వంపేట, కౌడిపల్లి మండలాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

● సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

సంగారెడ్డి క్రైం, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను మంగళవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు వర్షాకాలం పిల్లలు తాగే నీరు, ఆహారం కలుషితం కాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం వంటశాలలో వంటకాలను పరిశీలించారు. న్యాయపరంగా ఏమైనా సలహాలు, సూచనలు కావాలంటే తమను సంప్రదించాలని కోరారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

చేగుంట, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సిబ్బందికి ఆదేశించారు. నార్సింగి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఇంటింటికి వెళ్లి జ్వరం సర్వేలు నిర్వహించి పరీక్షలు చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను, ఓపి రిజిస్టర్ , ల్యాబ్, మందుల స్టోర్ రూమ్‌ను పరిశీలించారు.

ఆ గ్రామాలను ఇస్నాపూర్ మున్సిపాలిటీలో విలీనం చేయండి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు/పటాన్‌చెరు రూరల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): పటాన్‌చెరు మండలంలోని భానూరు, నందిగామ, క్యాసారం గ్రామాలను ఇస్నాపూర్ మున్సిపాలిటీలోకి విలీనం చేయాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను సంగారెడ్డి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెల్లాపూర్ పురపాలక పరిధి పోచారం గ్రామంలోని సర్వే నంబరు 69లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయడానికి భూమి కేటాయించాలని కోరారు. వీటికి సంబంధించిన తరగతులు ఇప్పటికే పటాన్‌చెరు డిగ్రీకళాశాలలో ప్రారంభమయ్యాయని వివరించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఇప్పటికే రూ.200 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. భూమి కేటాయించిన మరుక్షణం నిర్మాణ పనులు ప్రారంభించవచ్చని వివరించారు. పాశమైలారం గ్రామ పరిధిలోని కొత్తకుంట, పాపాయిగూడ కుంట, గొల్లవానికుంట, ఉబ్బానికుంట, వడ్లవానికుంట, ఆరోటోనికుంటలకు చెందిన 39.6 ఎకరాల భూమి పూర్తిగా అన్యాక్రాంతమైందని వివరించారు. వీటిపై ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా మార్చాలని కోరారు. ఈ మేరకు హైడ్రా, నీటిపారుదలశాఖ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చామని చెప్పారు.

పెండింగ్ కేసులు పూర్తి చేయాలి: డీఎస్పీ

తూప్రాన్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ కేసుల విచారణలు త్వరగా పూర్తి చేయాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం తూప్రాన్ పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో సీఐలు, ఎస్ఐలతో ఆగస్టు నెల క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించారు. జూలై నెలలో నమోదైన కొత్త కేసులు, పాత పెండింగ్ కేసులు, ఎన్‌బీడబ్ల్యూ లపై సమీక్షా నిర్వహించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి సక్రమైన పనితీరు, భద్రతా చర్యలపై చర్చించారు. సమావేశంలో సీఐలు రంగ కృష్ణ, జాన్‌రెడ్డి, వెంకటరాజాగౌడ్, ఎస్ఐలు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్

మెదక్ అర్బన్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): శాంతి భద్రత పరిరక్షణకే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పిల్లికోటల్‌లోని డబుల్ బెడ్‌రూం ఇళ్లల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 500 ఇళ్లల్లో సోదాలు చేశారు. సరైన పత్రాలు లేని బైకులు 134, ఆటోలు 13, కార్లు 2, ట్రాలీ 1 సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. నేర నియంత్రణలో భాగంగా కమ్యూనిటీ కాంటాక్ట్ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

యాంత్రీకరణతోనే వ్యవసాయం మనుగడ

పుల్‌కల్, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): యాంత్రీకరణతోనే వ్యవసాయం మనుగడ ఆధారపడి ఉన్నదని రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ వి.నాగిరెడ్డి అన్నారు. పుల్కల్ మండలం బస్వాపూర్ గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రంలో రైతులకు మంగళవారం వరిలో కలుపు యంత్రం (ప్యాడీ పవర్ వీడర్) ప్రదర్శనపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం వరి పంటలో కలుపు నివారణ యంత్రం పనితీరును ప్రదర్శించారు.

కళాశాల ఆవరణలో వనమహోత్సవం

నర్సాపూర్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వనమహోత్సవం ద్వారా నర్సాపూర్ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో వేయి మొక్కలు నాటారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీరాంచరణ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

నర్సాపూర్, ఆగస్టు12(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయం వద్ద విద్యార్థులు ధర్నా చేసి ఆర్డీవో మహిపాల్‌కు వినతిపత్రం అందచేశారు.

అన్నారం ప్రకృతివనం కాలనీలో చోరీలు

గుమ్మడిదల, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం గ్రామ శివారులో గల ప్రకృతి వనం కాలనీలో సోమవారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. వరసగా నాలుగు రోజులు పండగ సెలవులు రావడంతో కొందరు ఇంటికి తాళాలు వేసి ఊర్లకు వెళ్లారు. ఇదే అదనుగా తాళాలు పగలగొట్టి నాలుగిళ్లలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. తిరిగి ఇంటికి వచ్చిన ఇళ్ల యజమానులు వస్తువులు డబ్బులు పోయాయంటూ లబోదిబోమంటున్నారు. 3రోజుల క్రితం ఒక ఇంట్లో చోరీకి పాల్పడ్డ దొంగలు ప్రస్తుతం ఏకంగా నాలుగు ఇళ్లలో చోరీ చేశారు. సమాచారమందుకున్న పోలీసులు అక్కడ చేరుకొని విచారణ చేపట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు.

బీడీఎల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గృహిణి అదృశ్యం


అదృశ్యమైన వివాహిత

పటాన్‌చెరు ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): బీడీఎల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గృహిణి అదృశ్యం కేసు నమోదైంది. సీఐ జయకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా చెందిన తిరుపతి భార్య రమణతో 4 నెలలక్రితం తెల్లాపూర్ మున్సిపల్ పరిధి పాటి గ్రామానికి వచ్చారు. మంగళవారం ఉదయం భర్త తిరుపతి పనికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేసరికి భార్య ఇంట్లో కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో విచారించినా ఫలితం లేకపోయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

కాశీపూర్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

కంది, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణదారుల పై రెవెన్యూ అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. సోమవారం కంది శివారులోని చేర్యాల గేటు వద్ద అక్రమ నిర్మాణాలను తొలగించిన రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు కృషి చేస్తున్నారు. కాశీపూర్ లోని 108 సర్వే నెంబర్లు కొందరు ఆక్రమంగా రేకుల షెడ్లు ఇల్లు నిర్మిస్తున్నారని సమాచారం అందడంతో మంగళవారం సాయంత్రం ఆర్ఐ రంగయ్య పోలీస్ సిబ్బందితో వెళ్లి అక్రమ నిర్మాణాలను కూల్చి వేయించారు. ప్రభుత్వ స్థలాల అక్రమణకు పాల్పడితే కేసులు పెడతామని హెచ్చరించారు.

సతీశ్‌రావుకు కెమిస్ట్‌ల ఘన నివాళి


సంగారెడ్డిలోని కెమిస్ట్ భవన్‌లో విగ్రహానికి నివాళులర్పిస్తున్న కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నాయకులు, కుటుంబసభ్యులు

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 12(ఆంధ్రజ్యోతి): కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.సతీశ్‌రావు 5వ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. సంగారెడ్డిలోని స్థానిక కెమిస్ట్ భవన్‌లోని ఆయన విగ్రహానికి పలువురు కెమిస్ట్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అనుములు సంతోశ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు దశరథ్, కార్యదర్శి శశికాంత్, కోశాధికారి కృష్ణ, సభ్యులు చంద్రమోహన్, దయానంద్, శ్యామ్, రవి, అనీల్, రమేశ్, లక్ష్మణ్, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

గుమ్మడిదల, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): పేద, వెనుకబడిన విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో ప్రోత్సాహం అందించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం గుమ్మడిదల మండలంలోని 17 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు బొంతపల్లి న్యూ ల్యాండ్ కంపెనీ వారి సౌజన్యంతో, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ద్వారా స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి డీఈవో వెంకటేశ్వర్లు విద్యార్థులకు కిట్లను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఎంఈవో రాంబాబు, న్యూ ల్యాండ్ కంపెనీ ప్రతినిధులు, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌కు తక్కువ ధర కాంప్లెక్స్ ఎరువులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కంది, ఆగస్టు 12 (ఆంధ్రజ్యోతి): 20-20 కాంప్లెక్స్ ఎరువుల ధరలను అదుపులోకి తీసుకురావడానికి సంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారులు కృషి చేస్తున్నారు. బహుళ పోషకాలున్న ఎన్‌పీకే (నత్రజని, భాస్వరం, పోటాషియం) కాంప్లెక్స్ ఎరువుల ధరలు గత నెలలో 10 రోజుల్లో వివిధ కంపెనీల పేర్లు మారుస్తూ బస్తాకు రూ.150 పెరగడంతో రైతులు తమగోడును ఆంధ్రజ్యోతి ఎదుట వెళ్లబోసుకున్నారు. ఈ నెల 2న ఆంధ్రజ్యోతిలో 'కంపెనీల మాయాజాలం' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ స్పందించారు. ఎరువుల ధరలను నియంత్రించడానికి ఆయన డీలర్లతో మాట్లాడి చంబల్ కంపెనీ 20-20 కాంప్లెక్స్ ఎరువులను కంది పీఏసీఎస్ సరఫరా చేయించారు. ఇన్ని రోజులు నర్మదా కంపెనీ 20-20 కాంప్లెక్స్ ఎరువులు బస్తాకు రూ.1450 ఎమ్మార్పీతో ఉండగా, మంగళవారం నాడు దిగుమతి అయిన చంబల్ కంపెనీ ధర 50 కేజీల బస్తాకు రూ.1400 ఎమ్మార్పీతో ఉన్నది. దీంతో రైతులకు బస్తాకు రూ.50 చొప్పున తగ్గినట్టయ్యింది. 20 రోజుల క్రితం వరకు సరఫరా అయిన గ్రోమోర్ కంపెనీకి చెందిన 20-20 కాంప్లెక్స్ ఎరువులు 50 కేజీల బస్తాకు రూ.1300కు అందుబాటులో ఉండేది. మళ్లీ గ్రామోర్ కంపెనీ ఎరువులు తెప్పిస్తే తమకు మరో రూ.100 తగ్గుతుందని రైతులు ఆశిస్తున్నారు.

సైబర్ మోసాలపై పోరు

(5వ పేజీ తరువాయి)

సైబర్ వారియర్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. టీ షర్ట్‌లను అందజేశారు. సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

రీఫండ్‌లో జిల్లాకు ఐదో స్థానం

గత రెండు నెలల క్రితం జిల్లాలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా సైబర్ నేరాలలో రీఫండ్ విషయంలో సంగారెడ్డి జిల్లాకు ఐదో స్థానం దక్కింది. జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో మొత్తం 4,287 కేసుల్లో 206 సైబర్‌క్రైం కేసులు పరిష్కరించాం. సైబర్ కేటుగాళ్ల ఖాతాల నుంచి రూ.1.43కోట్లు బాధితులకు తిరిగి అప్పగించాం. సైబర్ మోసాలపై అక్షరాస్యులే ఎక్కువగా మోసపోతున్నారు. ఎవరైనా ఉచితంగా డబ్బులు ఇస్తామంటే నమ్మవద్దు. అనవసర లింకులను మొబైల్ ఫోన్లలో ఓపెన్ చేయకూడదు. డ్రగ్స్ కేసులో పాత్ర ఉందని, ఈడీ కేసు నమోదైందని మనీ ల్యాండరింగ్ కేసు నమోదైందని, డిజిటల్ అరెస్ట్ అంటూ ఎవరైనా భయభ్రాంతులకు గురిచేస్తే భయపడొద్దు. ముఖ్యంగా బ్యాంకు ఖాతాల వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు చెప్పకూడదు. సైబర్ మోసానికి గురైనట్లేయితే వెంటనే స్పందించి 1930 నంబర్ ఫిర్యాదు చేయాలి. లేదా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్ క్రైం.జివోవి.ఇన్‌లో ఫిర్యాదు చేయాలి.

-పరితోష్ పంకజ్, సంగారెడ్డి ఎస్పీ

జహీరాబాధ

(5వ పేజీ తరువాయి)

జలమయమయ్యాయి. అక్రమ కబ్జాల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటిపై ప్రత్యేక బృందాలతో చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

నిండుకుండలా నారింజ ప్రాజెక్టు

భారీ వర్షాల కారణంగా నారింజ ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరిగింది. ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం 85 ఎంసీఎఫ్‌టీకి చేరుకోవడంతో, దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో బూడిపాడ్, బూచెనెల్లి గ్రామాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. నారింజ పరివాహక ప్రాంతంలోని కోహీర్, కవేలి, రాయిపల్లి వంటి గ్రామాల శివారుల్లోని సుమారు 2వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వరద వల్ల పంట నష్టపోయిన రైతులు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. కోహీర్, ఝరాసంగం మండలాల్లో చెరువులు, వాగులు, పంట పొలాలను రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు. వరద నీరు ప్రవహిస్తున్న వాగులను దాటవద్దని, ప్రమాదాలు జరిగిన వెంటనే అధికారులకు తెలియజేయాలని తహసీల్దార్లు ప్రజలకు సూచించారు.